రేపల్లె నియోజకవర్గంలో...

వరుస సంఖ్య	ఎన్నికల సంవత్సరం	విజయం సాధించిన అభ్యర్థి	ఓటమి చెందిన అభ్యర్థి	పార్టీ
1.	1952	మోటూరి హనుమంతరావు	కె.చంద్రమౌళి	సీపీఐ
2.	1955	యడం చెన్నయ్య	మోటూరి హనుమంతరావు	కాంగ్రెస్
3.	1962	కొరటాల సత్యనారాయణ	యడం చెన్నయ్య	సీపీఐ
4.	1967	యడం చెన్నయ్య	కొరటాల సత్యనారాయణ	కాంగ్రెస్
5.	1972	యడం చెన్నయ్య	ఎం.సీతారామయ్య	కాంగ్రెస్
6.	1978	కొరటాల సత్యనారాయణ	యడం చెన్నయ్య	సీపీఎం
7.	1983	యడ్ల వెంకట్రావ్	ఎం.సుబ్రమణ్యం	టీడీపీ
8.	1985	యడ్ల వెంకట్రావ్	కె.రాజేంద్రప్రసాద్	టీడీపీ
9.	1989	అంబటి రాంబాబు	ముమ్మనేని వెంకటసుబ్బయ్య	కాంగ్రెస్
10.	1994	ముమ్మనేని వెంకటసుబ్బయ్య	అంబటి రాంబాబు	టీడీపీ
11.	1999	ముమ్మనేని వెంకటసుబ్బయ్య	అంబటి రాంబాబు	టీడీపీ
12.	2004	దేవినేని మల్లిఖార్జునరావు	ముమ్మనేని వెంకటసుబ్బయ్య	కాంగ్రెస్
13.	2009	మోపిదేవి వెంకటరమణారావు	అనగాని సత్యప్రసాద్	కాంగ్రెస్
14.	2014	అనగాని సత్యప్రసాద్	మోపిదేవి వెంకటరమణారావు	టీడీపీ
15.	2019	అనగాని సత్యప్రసాద్	మోపిదేవి వెంకటరమణారావు	టీడీపీ



పెనుమూడిలో ప్రవహిస్తున్న కృష్ణానది పుష్కర ఘాట్

నాటి రేవు పల్లె... నేటి రేపల్లె

- ప్రసిద్ధ పుణ్య క్షేత్రాలకు నెలవు
- నిజాంపట్నంలో ఆధునిక సొబగులు సంతరించుకున్న హార్బర్
- పర్యాటకులను ఆకర్షిస్తున్న దిండి బీచ్, పెనుమూడి కృష్ణానదీ పరివాహక ప్రాంతం

రేపల్లెరూరల్: పవిత్ర కృష్ణానది జలాల రేవుగా పెనుమూడి పంచన ప్రవహిస్తూ ఆ రేవు పేరుమీద గానే రేవుపల్లెగా పేర్గాంచి కాలక్రమంలో రేపల్లెగా రూపాంతరం చెందింది రేపల్లె పట్టణం. నిత్యం పచ్చని పంట పొలాలతో కళకళలాడే రేపల్లె పర్యాటక ప్రాంతానికి ఏమాత్రం తగ్గకుండా పురాతన దేవాలయాలతో, కృష్ణా జలలా పిల్లగాలులతో, సముద్రపు సొబగులతో నిత్యం ఆహ్లాదకర వాతావరణం పంచుతోంది.

నియోజకవర్గంలో వృత్తులు

నియోజకవర్గంలో ప్రధానమైన వృత్తులుగా వ్యవసాయం, చేనేత, మత్స్యకార, గీత కార్మిక వృత్తులు ఉన్నాయి. వరి, వేరుశనగ, మొక్క జొన్న ఎక్కువగా సాగవుతుంటాయి. వ్యవసాయం తరువాత ప్రధాన వృత్తులుగా చేనేత, గీత కార్మిక వృత్తులపై ఆయా వర్గాలు ఆధారపడి జీవిస్తున్నారు. దీంతో పాటు తీర ప్రాంతంలో మత్స్యకార పరిశ్రమపై ప్రధానంగా ఆధారపడి జీవిసున్నారు.

రేపల్లె నియోజకవర్గ తొలి మంత్రి మోపిదేవి

పునర్విభజన తరువాత రేపల్లె నియోజకవర్గంలో తొలి సారిగా 2009 ఎన్నికల్లో గెలుపొందిన మోపిదేవి వెంకటరమణారావుకు మంత్రి పదవి దక్కటంతో నియోజకవర్గానికి తొలి మంత్రిగా ముద్ర వేసుకున్నారు. రేపల్లె నియోజకవర్గంలో ఇప్పటివరకు 15 సార్లు శాసనసభకు ఎన్నికలు జరగగా ఆరు సార్లు కాంగ్రెస్, ఐదు సార్లు టీడీపీ, సీపీఐ రెండుసార్లు, సీపీఎం ఒక్కసారి అధికారాన్ని చేజిక్కించుకున్నాయి. కూచినపూడి నియోజకవర్గంలో 11 సార్లు ఎన్నికలు జరిగాయి. అనగాని భగవంతరావు తొలినియోజకవర్గ ఎన్నికల్లో కృషీకార్ లోక్‌పార్టీ (కేఎల్‌పీ) అభ్యర్థిగా విజయం సాధించారు. అనంతరం కాంగ్రెస్ నాలుగు సార్లు, టీడీపీ నాలుగు సార్లు, జనతాపార్టీ ఒకసారి, ఇండిపెండెంట్ అభ్యర్థికి ఒక్కసారి నియోజకవర్గ ప్రజలు పట్టంకట్టారు. రేపల్లె నియోజకవర్గం నుంచి తొమ్మిది మంది నేతలు శాసనసభకు ప్రాతినిధ్యం వహించగా కూచినపూడి నుంచి అయిదుగురు నేతలు ప్రాతినిధ్యం వహించారు. మొత్తం 14 మంది నేతలు రెండు నియోజకవర్గాల్లో ప్రాతినిధ్యం వహించినట్లయింది. వీరిలో మూడుసార్లు గెలుపొందిన వారిలో యడం చెన్నయ్య(రేపల్లె), అనగాని భగవంతరావు (కూచినపూడి), ఈవూరి సీతారామమ్మ (కూచినపూడి), మోపిదేవి వెంకటరమణారావు (కూచినపూడి), రేపల్లె నుంచి ఒకమారు వరుసగా మూడు సార్లు ఎన్నికైయ్యారు. రెండుసార్లు ఎన్నికైన వారిలో ఈవూరి సుబ్బారావు (కూచినపూడి), ముమ్మనేని వెంకటసుబ్బయ్య (రేపల్లె), యడ్ల వెంకట్రావు(రేపల్లె), కొరటాల సత్యనారాయణ (రేపల్లె), అనగాని సత్యప్రసాద్(రేపల్లె)లు ఉన్నారు. ఒక్కొక్కసారి ఎన్నికైనవారిలో మోటూరి హనుమంతరావు(రేపల్లె), అంబటి రాంబాబు(రేపల్లె), దేవినేని మల్లికార్జునరావులు (రేపల్లె), మోపిదేవి నాగభూషణం(కూచినపూడి)లు ఉన్నారు.


రేపల్లె నియోజకవర్గ ముఖచిత్రం

నియోజకవర్గ జనాభా..

మొత్తం ఓటర్లు **227232**

రేపల్లె నియోజకవర్గంలో 2.80 లక్షల మంది జనాభా ఉన్నారు.

పురుషులు	మహిళలు	ఇతరులు
111240	115979	13

నాన్‌డీబీటీ పథకాలు		
జగనన్న తోడు	7139	10.96
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	10968	21.00
జగనన్నగోరుముద్ద	8996	17.69
జగనన్న విద్యాకానుక	30599	3.11
ఇళ్ల స్థలాలు (భూసేకరణ,పరిహారం చెల్లింపు)	6129	113.95
మొత్తం	63831	166.71

రేపల్లె నియోజకవర్గంలో జూన్ 2019 నుంచి జూన్ 2023 వరకు వివిధ పథకాలతో లబ్ధి:

పథకం	లబ్ధిదారులు	లబ్ధి(కోట్లలో)
వైఎస్సార్ పెన్షన్ కానుక	71235	309.34
జగనన్న అమ్మ ఒడి	32805	86.83
వైఎస్సార్ చేయూత	27748	82.49
వైఎస్సార్ఆసరా	56075	14.77
వైఎస్సార్ రైతు భరోసా	47377	106.32
ఇంటి నిర్మాణానికి (నేరుగా చెల్లింపు)	1134	20.90
వైఎస్సార్ సున్నా వడ్డీ	52067	18.91
వైఎస్సార్ కాపునేస్తం	6034	17.85
ఉచిత పంటల బీమా	7180	14.44
జగనన్న విద్యా దీవెన	24620	380.33
జగనన్న వసతి దీవెన	18204	18.86
వైఎస్సార్ నేతన్న నేస్తం	977	7.3
వైఎస్సార్ ఈబీసీ నేస్తం	4813	8.3
వైఎస్సార్ బీమా	506	7.41
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	20362	16.74
వైఎస్సార్ వాహన మిత్ర	2405	4.9
సున్నా వడ్డీ పంట రుణాలు	6478	32.96
జగనన్న చేదోడు	2434	7.6
వైఎస్సార్ మత్స్యకార భరోసా	9076	20.11
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	3785	13.8
తెల్లరేషన్‌కార్డు దారులకు కోవిడ్ సాయం	32871	3.20

పథకం		లబ్ధి(లక్షల్లో)
జగనన్న విదేశీ విద్యాదీవెన	328	5.18
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	2836	13.98
అగ్రిగోల్డ్ చెల్లింపులు	220	22.9
వైఎస్సార్ లానేస్తం	40	12.6
వైఎస్సార్ కల్యాణ మస్తు, షాదీతోఫా	59	41.5
అర్చకులు/ఇమాంలు/పాస్టర్లకుసాయం	12	60వేలు
మొత్తం	430981	1545.82

రేపల్లె ప్రత్యేకతలు

శాతవాహన ప్రభువులు, కాకతీయ సామ్రాజ్య అల్లుడైన జైతూగి ఈ ప్రాంతాన్ని పాలించినట్లు చరిత్రలో ఆధారాలు కనిపిస్తున్నాయి. రేపల్లె మండలంలో మోర్తోట గ్రామంలో మునుల తోటగా పేరుగాంచిన ముక్తేశ్వరస్వామి ఆలయం, చోడాయపాలెంలో చోళులతో నిర్మితమైన చౌడేశ్వరస్వామి ఆలయం, అరవపల్లిలో బాల కోటేశ్వరస్వామి ఆలయం, పట్టణంలోని అంకమ్మ చెట్టు వద్ద వందల సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ లక్ష్మీ సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయాలు ఎంతగానో పేర్గాంచిన దేవాలయాలు. నిజాంపటన్ంలో ఆధునిక సొబగులు సంతరించుకుంటున్న హార్బర్, దిండి బీచ్, పెనుమూడి కృష్ణానది పరివాహక ప్రాంతం ఎంతగానో ప్రాముఖ్యత సంతరించుకున్నాయి. స్వాతంత్రోద్యమ కాలంలో ఏర్పడిన కావూరు వినయాశ్రయానికి ఎంతో విశిష్టత ఉంది.

నియోజకవర్గ స్వరూపం



2009 నియోజకవర్గ పునర్విభజన ముందు రేపల్లె నియోజకవర్గం రేపల్లె, కూచినపూడి నియోజకవర్గాలతో ఉండేది. రేపల్లె నియోజకవర్గంలో రేపల్లె పట్టణం, రేపల్లె రూరల్ నాలుగు పంచాయతీలు, భట్టిప్రోలు, చెరుకుపల్లి మండలాలు ఉండేవి. కూచినపూడి నియోజకవర్గంలోని నగరం, నిజాంపట్నంతో పాటు రేపల్లె మండలంలోని 24 పంచాయతీలు ఉండేవి. నియోజకవర్గ పునర్విభజన అనంతరం భట్టిప్రోలు మండలం వేమూరు నియోజకవర్గంలో కలవగా మిగిలిన మండలాలన్నీ కలిసి రేపల్లె నియోజకవర్గంగా ఏర్పడింది.

క్లుప్తంగా

సంక్షేమానికి పట్టం కడదాం



భట్టిప్రోలు: రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలు గుర్తించి వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి పట్టం కట్టాలని ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి కోరారు. గురువారం పెదపులివర్రులో ఇంటింటి ప్రచారం నిర్వహించి కరపత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులుగా వరికూటి అశోక్‌బాబు, నందిగం సురేష్‌లను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు జంపని మునిలక్ష్మి, నిమ్మగడ్డ ప్రమీల, బూత్ కమిటీ కన్వీనర్లు జల్లి జోషి కాంత్, దావూరి నాగమల్లేశ్వరరావు, పంచాయతీ మాజీ వార్డు సభ్యులు ఎస్.నాగభూషణం, బూత్ కమిటీ సభ్యులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సత్తా చాటిన వసతి గృహ విద్యార్థి



భట్టిప్రోలు: పదో తరగతి పరీక్షల్లో బాపట్ల జిల్లా స్థాయిలో సంక్షేమ వసతి గృహాల పరిధిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థిని వసతి గృహ సంక్షేమ అధికారులు గురువారం అభినందించారు. భట్టిప్రోలు టీఎంరావు హైస్కూల్‌లో చదివి 556 మార్కులు సాధించిన చదివిన గుడిమెట్ల అవినాష్‌ను అధికారులు ఘనంగా సన్మానించారు. వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ భట్టిప్రోలు బీసీ హాస్టల్‌లో ఉంటూ పదో తరగతి పరీక్షల్లో అవినాష్ ప్రతిభ చూపాడు. పూర్వ వసతి గృహ సంక్షేమ అధికారి చంద్రశేఖరరావు రెండు జతల నూతన వస్త్రాలు, ప్రస్తుత వసతి గృహ సంక్షేమ అధికారి ఎంవీ సుబ్బారావు రూ.వెయ్యి నగదు అందజేశారు. కరస్పాండెంట్ పి.మల్లిఖార్జునరావు ప్రధానోపాధ్యాయులు చందలూరి రామకోటేశ్వరరావు పాల్గొన్నారు.

పండుటాకులకు తప్పని తిప్పలు

- పింఛను సొమ్ము కోసం బ్యాంకుల వద్ద బారులు తీరిన లబ్ధిదారులు
- మండే ఎండల్లో రోజంతా బ్యాంకుల వద్ద పడిగాపులు
- చంద్రబాబు కుటిల రాజకీయాలపై వృద్ధుల మండిపాటు

రేపల్లె రూరల్: గత నెల పింఛన్‌ల కోసం సచివాలయానికి పరుగులు తీసి ఇబ్బందులు పడ్డ వృద్ధులను మరోమారు ఇబ్బందులు పెట్టేలా ఈ నెల డీబీటీ విధానంలోనే పింఛన్ చెల్లించాలంటూ మరోమారు చంద్రబాబు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో పింఛన్‌దారులు పింఛన్ సొమ్ము కోసం నరకయాతన అనుభవిస్తున్నారు. సొమ్ము తీసుకునేందుకు, తమ సొమ్ము బ్యాంక్‌లో జమ అయ్యిందో లేదో తెలుసుకునేందుకు పల్లెల నుంచి పట్టణాలకు పరుగులు పెడుతున్న పరిస్థితులు కనిపించాయి. రేపల్లె మండలంలోని వివిధ గ్రామాల నుంచి పట్టణాలకు పింఛన్ సొమ్ముకై వచ్చిన వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భానుడి భగభగలతో పాటు బ్యాంకుల్లో బారులు తీరిన క్యూలతో పింఛన్ సొమ్ము తీసుకునేందుకు వేచి చూసి నరకయాతన అనుభవించారు. ఈ బ్యాంక్‌లో జమ కాలేదని, వేరే బ్యాంకులో జమ అయ్యాయని బ్యాంకర్లు చెప్పిన సమాధానంతో పింఛనుదారులు అవాక్కయ్యారు. మరలా ఆ బ్యాంకుకు వెళ్లి గంటలకొద్ది వేచి ఉండాలా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని అన్ని బ్యాంకుల వద్ద గురువారం పింఛన్‌దారుల రద్దీ కనిపించింది.


గుళ్లపల్లి యూనియన్ బ్యాంకు వద్ద కిక్కిరిసి ఉన్న పింఛనుదారులు



అరుంబాక ఎస్‌బీఐ బ్యాంక్ ముందు పడిగాపులు గాస్తున్న వృద్ధులు

బ్యాంకుల వద్ద పింఛన్‌దారుల నరకయాతన

చెరుకుపల్లి: వరుసగా రెండో నెల కూడా అవ్వాతాతలు, వికలాంగులు, వితంతువులు, డయాలసిస్ రోగులు, ఇతర పింఛను దారులు మండుటెండలో కిలోమీటర్ల మేర అటు సచివాలయాల చుట్టూ ఇటు బ్యాంకుల చుట్టూ తిరగలేక నానా ఇబ్బందులు పడ్డారు. గత నెలలో సచివాలయాల వద్దే అందించిన పెన్షన్ నగదు మే నెలలో మాత్రం బ్యాంకుల ద్వారా తీసుకోవాలని అధికారులు తెలిపారు. గురువారం ఉదయం 10గంటల నుంచే పింఛన్ దారులు మండలంలోని వారి పరిధిలో ఉన్న బ్యాంకులకు చేరుకుని పడిగాపులు కాశారు. తీరా బ్యాంకులు తెరవగానే కొంతమంది పింఛన్ దారులు ఖాతాలు రన్నింగ్‌లో లేక, నగదు డ్రా చేసుకునేందుకు ఓచర్ పత్రం రాయటం రాక తీవ్ర ఇబ్బందులు పడ్డారు.


రేపల్లెలోని ఓ బ్యాంక్ బయట కూర్చొని పెన్షన్ కోసం నిరీక్షిస్తున్న వృద్ధురాలు

నాకు దిక్కెవరు..?



నడవలేని స్థితిలో పింఛన్ కోసం గ్రామ సచివాలయానికి వెళితే బ్యాంకులో పడతాయి వెళ్లి అడగమని చెప్పారు. నాకు ఎలాంటి బ్యాంకు ఖాతా లేదు. ఏమి చేయాలో అర్థం కావడం లేదు. అధికారులు చొరవ తీసుకొని నాకు న్యాయం చేయాలి. ఇల్లూ వాకిలి లేదు. బస్టాండ్ ఆవరణలోనే తలదాచుకుంటున్నాను.

–పులుగు చెన్నారెడ్డి, పిట్టలవానిపాలెం

కలలో కూడా ఊహించలేదు



పింఛను నగదు కోసం ఇన్ని ఇబ్బందులు పడాల్సి వస్తుందని కలలో కూడా ఊహించలేదు. గత నెల సచివాలయంలో ఇచ్చినా కొంత ఇబ్బంది పడ్డా తెచ్చుకున్నాం. ఈ నెలలో బ్యాంక్ ఖాతాలో జమ అయ్యాయని చెప్పటంతో స్టేట్ బ్యాంక్‌కు వెళ్లాను. ఖాతాలో నగదు పడలేదని అధికారులు చెప్పారు. అక్కడి నుంచి సచివాలయంకు వెళ్లి అధికారులను అడగ్గా పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో జమ అయినట్లు చూపుతోందని చెప్పారు. ఆ బ్యాంక్‌లో ఉన్న అకౌంట్‌ను ఎప్పుడో రద్దు చేసుకున్నాను. ఆ బ్యాంక్‌లో ఆ అకౌంట్‌లో ఎలా పడిందో అర్థం కావటంలేదు. ఆ బ్యాంక్‌కు వెళ్లి నగదు తెచ్చుకుందామంటే రేపల్లెలో ఆ బ్యాంక్ లేదని చెప్పారు. తెనాలిలో బ్యాంక్ ఉన్నట్లు తెలుసుకున్నా. శుక్రవారం వెళ్లి నగదు పరిశీలించుకుంటా. రాజకీయ స్వార్థం కోసం చంద్రబాబు మాలాంటి వారిని ఇబ్బందులకు గురిచేయటం తగదు.

–వి.కోమల కుమార్, రేపల్లె.

మాపై చంద్రబాబుకు ఎందుకింత కక్ష



వలంటీర్లే ఇంటికి వచ్చి పింఛను అందించే విధానం ఎంతో బాగుంది. ప్రతి నెల నిద్ర లేవక ముందే వచ్చి మా గ్రామంలో పింఛనులు అందించేవారు. గత నెల సచివాలయం వద్దకు వెళ్లాలని చెబితే వెళ్లి తెచ్చుకున్నాం. మరలా ఈ నెల బ్యాంక్ ఖాతాలో జమ అవుతాయని చెప్పారు. మా పింఛను దారులపై చంద్రబాబు ఎందుకు కక్ష కడుతున్నారో అర్థం కావటంలేదు. రాజకీయాలను పక్కన పెట్టి పింఛన్‌దారులు ఇబ్బందులు పడకుండా ఇంటికే వచ్చి పింఛను అందించేలా చర్యలు తీసుకోవాలి. వృద్ధాప్యంలో ఉన్న మాలాంటి వారిని ఆదుకోవాలని జగనయ్య ఇంటి వద్దకే పింఛను అందిస్తున్నాడు. మళ్లీ ఆయన వస్తేనే మాకు మంచి జరుగుతుంది.

–యరగళ్ల శ్రీనివాసరావు, గుడ్డికాయలంక, రేపల్లె మండలం

బ్యాంకుల వద్ద పడిగాపులతో నరకయాతన



గత ప్రభుత్వంలో పింఛను సొమ్ము తీసుకోవటానికి తీవ్ర ఇబ్బందులు పడేవాళ్లం.జగనన్న ప్రభుత్వం వచ్చాక ఇంటికే వచ్చి పింఛను అందిస్తున్నారు. మరలా రెండు నెలల నుంచి ఎన్నికలు జరుగుతున్నాయని చెప్పి చంద్రబాబు ఫిర్యాదులు వల్ల పింఛన్ పంపిణీలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

గత నెలలో ఊళ్లో ఉన్న సచివాలయంకు వెళ్లి పింఛను సొమ్ము తెచ్చుకున్నాను. ఈ నెలలో బ్యాంకులకు వెళ్లాలని అధికారులు చెప్పారు. నాతో పాటు మా అమ్మ ఎస్తేరు రాణిని తీసుకుని రేపల్లె బ్యాంక్‌కు వచ్చాను. మమ్మల్ని ఇబ్బందులు పెడుతున్న చంద్రబాబుకు గుణపాఠం చెబుతాం.

– మరియమ్మ, శింకపాలెం, నిజాంపట్నం మండలం.